# బీటీ రోడ్ మంజూరు చేయించండి...

## కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన మహిళా జిల్లా ఉపాధ్యక్షులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, మొండికుంట గ్రామం నుండి చిన్న రామచర్ల మీదుగా పోచన్నపేట గ్రామం వరకు ప్రజలు బీటి రోడ్డు లేక ఇబ్బందులకు గురవుతున్నారని మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్న రోడ్డును మంజూరు చేయలేకపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేస్తూ, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ముఖ్యమంత్రి, మంత్రుల , ఎంపీ, దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షురాలు బడికి ఇందిరా, జంగిటివిద్యనాథ్, మాజీ సర్పంచ్ పిన్నింటి బాపిరెడ్డి, కళ్లెం రమేష్, కాసాల కరుణాకర్ గుర్రపు బాలరాజు, నల్ల మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డిమాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్గ సిద్ధులు పుర్మ రామ్ రెడ్డి ,నూనె ముంతల బాపు గౌడ్, గొల్లపెల్లి ఊర్మిళ ,కొత్త రేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవ కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామం శ్రీ ఆది మాహా విష్ణు దేవాలయంలో వచ్చేనెల స్వామివారి ముక్కోటి ఏకాదశి సందర్భంగా అదేవిధంగా కళ్యాణ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని దేవాలయ కమిటీ వారు నిర్ణయించారు. దీనిలో భాగంగా ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగినది ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా పన్నాల రాజు రెడ్డి ఉపాధ్యక్షులు పున్న యాదగిరి, ఊదర కోయిగూర బిక్షపతి ప్రధాన కార్యదర్శి సిల్వేరు లింగస్వామి, రావుల శ్రీశైలం చీమకండ్ల శ్రీనివాస్ గుడ్డేటి నర్సింహా ప్రచార కార్యదర్శిబిట్టు రాము సంస్కృతి కార్యదర్శి %అ%బొమ్మ తిరుమలేష్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు వరకాంతం జంగారెడ్డి ఉపాధ్యక్షులు బొమ్మ బిక్షం కోశాధికారి కోయిగూర బాబు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

